# శ్రీ అత్రి మునికృత శ్రీరామస్తుతి

శ్రీరాముని ఆగమన వార్త విన్న అత్రిముని పులకితుడై పరుగుతో ఎదురు వెళ్ళు చుండెను. శ్రీరాముడు శ్రీఘ్రగమనముతో వెళ్ళి మునికి సాష్టాంగ నమస్కారము చేసెను. సాష్టాంగపడిన శ్రీరాముని లేవనెత్తి అత్రిముని హృదయమునకు హత్తుకొని ఆశ్రమము లోనికి తీసుకొనివచ్చి ఆశీనులను కావించెను. మునిచే సమర్పించబడిన కందమూల ఫలములను శ్రీరాముడు అత్యంత ప్రీతితో స్వీకరించెను. అప్పుడు ఆశీనుడై వున్న శ్రీరాముని దివ్య శోభను తిలకించి చతురుడైన మునివరుడు చేతులు జోడించి చేసిన స్తుతియే “అత్రిమునికృత శ్రీరామస్తుతిః”

K Praveen Achary Vishwakarma (Baspally). Related Posts Visit- https://stotra.online

# శ్రీ అత్రి మునికృత శ్రీరామస్తుతి

**నమామి భక్తవత్సలం । కృపాలు శీలకోమలమ్ ।**
**భజామి తే పదాంబుజం | ఆకామినం స్వధామజమ్ ॥**
**నికామ శ్యామసుందరం । భవాంబునాథ మంథరమ్ |**
**ప్రఫుల్ల కంజలోచనం | మదాదిదోష మోచనమ్ !!1!!**

## భావం

భక్తవత్సలా! దయానిధీ! కోమలస్వభావా! దేవా! మీ కివే నా ప్రణామములు. నిష్కామ భక్తులకు స్వధామము నిచ్చు మీ చరణాంబుజములను నిత్యము నేను సేవించెదను. అత్యంత సుందర శ్యామశరిరధారివి. ప్రఫుల్ల కమల నెత్రుడవు. జన్మ మరణ రూపభవాంబుధిని మథించు మంధరాచలుడవు. మదాది దోష నివారకుడవు.

K Praveen Achary Vishwakarma (Baspally). Related Posts Visit- https://stotra.online

# శ్రీ అత్రి మునికృత శ్రీరామస్తుతి

**ప్రలంబ బాహువిక్రమం ప్రభో ప్రమేయ వైభవం |**
**నిషంగ చాపనాయకం | ధరం త్రిలోక నాయకమ్ ||**
**దినేశవంశ మండనం | మహేశచాప ఖండనమ్ |**
**మునింద్ర సంత రంజనం | సురారిబృంద భంజనమ్ !!2!!**

## భావం

ప్రభూ! మీ ఆజానుబాహువుల బలపరాక్రమములు, అతులిత ఐశ్వర్య వైభవముల్లు మా బుద్ధిగతి కందనివి. ధనుర్బాణములు, అంబులపొది ధరించి నీవు ముల్లోకములను పోషించుచున్నావు.
నీవు సూర్యవంశ విభూషణుడవు. శివధనుర్భంగము చేసినవాడవు. దేవవిరోధులైన రాక్షస వంశ నాశకుడవు. మునిపుంగవులకు, సాధువులకు ఆనంద ప్రదుడవు.

K Praveen Achary Vishwakarma (Baspally). Related Posts Visit- https://stotra.online

# శ్రీ అత్రి మునికృత శ్రీరామస్తుతి

**మనోజవైరి వందితం | అజాది దేవ సేవితం |**
**విశుద్ధబోధ విగ్రహం | సమస్త దూషణాపహమ్ ||**
**నమామి ఇందిరాపతిం | సుఖాకరం సతాంగతిమ్ |**
**భజే సశక్తి సానుజం | శచీపతి ప్రియానుజమ్ !!3!!**

## భావం

కామారి మహాదేవ సంసేవితుడవ. బ్రహ్మాది దేవవంద్యుడవు. విశుద్ధ జ్ఞాన స్వరూపుడవు. సమస్త దోష నివారకుడవు. ఏకైక సజ్జనాధారా! ఆనందనిలయా! హే లక్ష్మీపతీ! నీకు నమస్కరించుచున్నాను. శచీపతి సహోదరుడవైన ఓ వామనమూర్తి! శక్తి స్వరూపిణి సీతామాత, లక్ష్మణ సమేతుడవైన ఓ శ్రీరామచంద్రమూర్తి! మీ కివే నా ప్రణామములు.

K Praveen Achary Vishwakarma (Baspally). Related Posts Visit- https://stotra.online

# శ్రీ అత్రి మునికృత శ్రీరామస్తుతి

**త్వదంఘ్రి మూల ఏ నరాః | భజంతి హీనమత్సరాః |**
**పతంతి నో భవార్ణవే వితర్కవీచి సంకులే ||**
**వివిక్త వాసినః సదా | భజంతి ముక్తయే ముదా |**
**నిరస్య ఇంద్రియాదికం ప్రయాంతి తే గతిమ్ స్వకమ్ !!4!!**

## భావం

ఏ మానవులు మత్సరహీనులై మీ పాదకమలములను సేవించుచుందురో వారెన్నటికి కుతర్కమయమైన జనన మరణ రూప సంసృతీ చక్రములో పడిపోరు. ఏకాంతవాసము చేయుచూ ఇంద్రియ నిగ్రహులై ప్రసన్న చిత్తముతో మిమ్ము సేవించు, ముముక్షువులు తమ నిజస్వరూపమును, స్వస్తానమును తప్పక పొందుదురు.

K Praveen Achary Vishwakarma (Baspally). Related Posts Visit- https://stotra.online

# శ్రీ అత్రి మునికృత శ్రీరామస్తుతి

తమేక మద్భుతం ప్రభుం నిరీహ మీశ్వరం విభుమ్ |
జగద్గురుం చ శాశ్వతమ్ | తురీయమేవ కేవలమ్ ||
భజామి భావవల్లభం | కుయోగినాం సుదుర్లభమ్ |
స్వభక్త కల్పపాదపం | సమం సుసేవ్య మన్వహమ్ !!5!!

## భావం

ప్రభూ! నీవద్వితీయుడవు. అద్భుత విలక్షణుడవు. సర్వసమర్థుడవు. ఇచ్చా రహితుడవు. ఈశ్వరుడవు. సర్వ వ్యాపివి. జగద్గురుడవు. సనాతనుడవు. గుణాతీతుడవు. కేవలుడవు.భక్తిభావ ప్రియుడవు. విషయలోలురకు అత్యంత దుర్లభుడవు. భక్త కల్పద్రుమమవు. సర్వసముడవు. సులభసేవ్యుడవైన నిన్ను నిరంతరము కొలిచెదను.

K Praveen Achary Vishwakarma (Baspally). Related Posts Visit- https://stotra.online

# శ్రీ అత్రి మునికృత శ్రీరామస్తుతి

**అనూపరూప భూపతిం | నతోహ ముర్విజాపతిం |**
**ప్రసీద మే నమామి తే పదాబ్జ  భక్తి దేహి మే ||**
**పఠంతి యే స్తవం ఇదం | సదాదరేణ తే పదమ్ |**
**వ్రజన్తి నాత్ర సంశయం | త్వదీయ భక్తి సంయుతాః !!6!!**

## భావం

అనుపమ సుందరరూపా! జానకీవల్లభా! నీకు ప్రణమిల్లు చున్నాను. నాపై ప్రసన్నుడవు కమ్ము. నాకు మీ పాదాబ్జములందు భక్తిని ప్రసాదించుము. ఏ మానవులీ స్తోత్రమును భక్తితో పఠింతురో వారు మీ భక్తినిపొంది మీ దివ్య దామమును నిశ్చయముగా పొందుదురు. దీనికి తిరుగు లేదు.

K Praveen Achary Vishwakarma (Baspally). Related Posts Visit- https://stotra.online